క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి రూ.51 వేల విరాళం



భిక్కనూరు: సిద్ధరామేశ్వరనగర్ గ్రామంలోని పురాతనమైన పబ్బతి ఆలయం పునర్నిర్మాణానికి రామేశ్వర్‌పల్లి ఎంపీటీసీ మద్దిచంద్రకాంత్ రెడ్డి–శ్యామల దంపతులు రూ.51 వేలను బుధవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విరాళ దాత దంపతులైన చంద్రకాంత్‌రెడ్డి–శ్యామలను శాలువాతో మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, వీడీసీ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, ప్రతినిధులు ప్రసాద్, సిద్ధరాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడి రాజీనామా



బీబీపేట: బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు అగ్గి రవీందర్ బుధవారం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. మండలంలోని శేరిబీబీపేట గ్రామానికి చెందిన అగ్గి రవీందర్ విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ 2018లో బీఆర్ఎస్‌లో చేరారు. వ్యక్తిగత కారణాల వల్లనే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విశ్వ బ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి టౌన్/కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని లింగాపూర్ విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కమ్మరి శంకరయ్య, వడ్ల శంకరయ్య, అధ్యక్షుడిగా వడ్ల కిష్టయ్య, ఉపాధ్యక్షుడిగా బాలరాజు, కోశాధికారిగా రాములు, ఉపకోశాధికారిగా నారాయణ, కార్యదర్శిగా నటరాజు, సహాయ కార్యదర్శిగా సత్యం, సలహాదారులుగా సంగమేశ్వర్, భూమయ్య, రవి, నరహరి, నరేందర్, గౌరీశంకర్, సంగయ్య, గంగరాజులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



పిట్లం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఇతర పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్ బాలరాజ్, మాజీ ఉప సర్పంచ్ హేమ్‌సింగ్, వార్డు సభ్యులు సాయిలు, శేఖర్ తదితరులు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు.

గర్గుల్ మాజీ సర్పంచ్..



కామారెడ్డి టౌన్: కామారెడ్డి మండలంలోని గర్గుల్ మాజీ సర్పంచ్ రవితేజ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు 50 మందికి పైగా చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

సొంత గూటికి మామిండ్ల..



కామారెడ్డి టౌన్: మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నేత మామిండ్ల అంజయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. 45 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఆరేళ్ల క్రితం బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో బుధవారం సొంత గూటికి చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత



కామారెడ్డి టౌన్/బీబీపేట: బీబీపేట మండల కేంద్రానికి చెందిన తేలు ప్రశాంత్, తన కంటి చూపు కోల్పోవడంతో చికిత్స కోసం ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్‌ను సంప్రదించారు. ఆయన చొరవ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4.50లక్షల చెక్కును బుధవారం బాధిత కుటుంబానికి ఇప్పించారు. మెరుగైన చికిత్సను అందించాలని వారి కుటుంబసభ్యులకు సూచించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుతారి రమేష్, సలీం, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడ రామాలయంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యుడు



బిచ్కుందలో పట్టువస్త్రాలు సమర్పించేందుకు వస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



ఎల్లారెడ్డి రామాలయం ఆవరణలో ఎంపీ బీబీ పాటిల్



తాడ్వాయి శబరి మాత ఆశ్రమంలో ..



మాచారెడ్డిలో ..



కామారెడ్డి ఎన్‌జీవోస్ కాలనీ సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద వడ పప్పు, పానకం పంపిణీ



తుజాల్‌పూర్‌లో..

ఊరూరా రాములోరి కల్యాణం



అక్కాపూర్‌లో..



దోమకొండలో..



దేవునిపల్లిలో నిర్వహించిన రాములోరి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

- ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు
- జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిన ఆలయాలు, వీధులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో శ్రీరామ నవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఊరిలో ఉన్న కోదండ రామాలయాల్లో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కల్యాణోత్సవాన్ని తిలకించడానికి భారీగా భక్తులు హాజరయ్యారు. ముందుగా సీతారాముల విగ్రహాలను ట్రాక్టర్లపై ఉంచి గ్రామాల్లో ఊరేగింపు చేశారు. కల్యాణం సందర్భంగా పలువురు పట్టువస్త్రాలతో పాటు ఒడి బియ్యం, గాజులు, కుంకుమ పసుపు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాల వద్ద వడపప్పు, పానకం పంపిణీ చేశారు. ఆలయాలు జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగాయి. ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తోట లక్ష్మీకాంతారావు, మదన్‌మోహన్ రావు, కాటిపల్లి వెంకటరమణారెడ్డితో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు స్థానికంగా ఉన్న ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సీతారాముల శోభాయాత్రలో పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని రామాలయంలో..



కామారెడ్డి రైల్వే స్టేషన్ ఆవరణలో..



అచ్చంపేటలో సీతారాముల కల్యాణం



బిచ్కుందలో .. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింథే



జిల్లా కేంద్రంలో.. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ



అడ్లూర్ ఆలయంలో మంగళసూత్రాన్ని చూపిస్తున్న అర్చకులు



బాన్సువాడ రామాలయంలో..



బిచ్కుంద రామ మందిరంలో భజన చేస్తున్న వార్కారీలు



పెద్దకొడప్‌గల్‌లో ఊరేగింపు



నస్రుల్లాబాద్‌లో ..



రాజంపేటలో ..



సదాశివనగర్‌లో సీతారాముల విగ్రహాల ఊరేగింపు



ఎల్లారెడ్డిలో కల్యాణానికి హాజరైన భక్తులు



మద్నూర్‌లో భజన చేస్తున్న గ్రామస్తులు



కొండాపూర్ గ్రామంలో..



మాచాపూర్ రామాలయంలో..



గోపాల్‌పేట్ రామాలయంలో ..



మద్నూర్‌లోని రామ మందిరంలో..



భిక్కనూరులో విగ్రహాల ఊరేగింపు



బాన్సువాడలో శోభాయాత్ర



లింగంపేట రామాలయంలో..

తొమ్మిది ఆలయాలకు పట్టు వస్త్రాల సమర్పణ



దోమకొండ: మండలంలోని ముత్యంపేట గ్రామ వీరప్రతాన అంజనేయస్వామి ఆలయం నుంచి శ్రీరామనవమి సందర్భంగా తొమ్మిది ఆలయాలకు పట్టువస్త్రాలను పంపించినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. దోమకొండతో పాటు, జంగంపల్లి, అంచనూరు, బీబీపేట, భిక్కనూరు, భీమునిమల్లారెడ్డి, కామారెడ్డి, రామారెడ్డి, చుక్కాపూర్ ఆలయాలకు శ్రీరామనవమి కోసం పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

రస్నా, మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



శోభాయాత్రకు వచ్చిన వారికి రస్నా, మజ్జిగ, నీళ్లు అందజేస్తున్న ముస్లింలు

బాన్సువాడ: శ్రీరామనవమి పురస్కరించుకుని బుధవారం బాన్సువాడలో హిందూ వాహిని ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక రామాలయం నుంచి పాత బాన్సువాడ, అంబేడ్కర్ చౌరస్తా, గాంధీచౌక్, తాడ్కోల్ చౌరస్తా మీదుగా రామాలయానికి చేరుకుంది. రాముడు, హనుమంతుడి విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రకు వచ్చిన యువకులకు ముస్లింలు రస్నా, మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లు అందజేశారు. స్థానిక రాజీవ్‌చౌరస్తాలో వార్డు మాజీ సభ్యులు షేక్ అక్బర్, షేక్ సలీం, లయక్‌ల ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో బిచ్కుంద మఠాధిపతి సోమయాప్ప, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ, ప్రముఖ వ్యాపార వేత్త మోరియల్ శ్రీనివాస్‌రావు, తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జ్యూస్ పంపిణీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పండ్ల జ్యూస్‌ను పంపిణీ చేశారు. సుమారు రెండు వేల మంది భక్తులకు జ్యూస్ అందజేశారు. సంఘం అధ్యక్షుడు కిశోర్, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని రామాలయం వద్ద బుధవారం గ్రామస్తులు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఎడ్ల బండ్లను ఊరేగించి రామాలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు.